# అమరారామం

శ్రీ కవికొండల వేంకటరావు

సర్వేసర్వత్రా 'అమరావతి' అని ప్రఖ్యాతి వడసిన అమృతస్థానమే 'అమరారామం'. ఇప్పటివఱకు నేను జేసిన ప్రయాణాల్లో అనుకొన్నప్రకారము నెరవేరిన వాటిల్లో 'అమరావతీ' ప్రయాణం అగ్రస్థానం వహిస్తోం దనవచ్చు. క్రితంరాత్రి ౧౨ గంటలకు సరిగా రైలుబండి గోదావరి స్టేషన్లో ఎక్కా లనుకున్నాను, ఎక్కేశాను. మర్నాటి ఉదయం ౫-30 కు బెజవాడలో దిగా లనుకున్నాను, దిగేశాను. మఱి ఆ ఉదయమే ౮-3౦ గంటలకు గుంటూరు బస్సుస్టాండువద్ద ఉండా లనుకున్నాను, ఉండేశాను. ౯ గంటలకు బస్సు కదలాలని అనుకున్నాను, కదిలింది. దూరాన్నే నీలపుకొండలు, దగ్గరసా నల్ల నేల, అక్కడక్కడ పైరు, ఎక్కడ చూచినా దారిప్రక్కల చిగురుపట్టిన చింతచెట్లసారు కనబరుస్తూ, బస్సు అతివేగంగా 'గోరంట' 'నిడుముక్కల' 'తాటికొండ' మొదలైన ఊళ్లు దాటుకుంటూ ౧౦-3౦ గంటలకు 'అమరావతీ' ఊరిమధ్య ఆగా లనుకున్నాను, ఆగింది.

ముందెక్కడో వోయిక్కభుక్తికి చెప్పకోని మఱీ అమరావతీచరితామృత మాస్వాదిద్దాం అని వర్తమానవ్యవహారంగా "ఈ వూళ్లో అన్నంవేసే హోటళ్లున్నాయా?" అని అడిగాను. 'లే' వన్నారు. "పేదరాశి పెద్దమ్మ యిల్లు?" అని పృచ్ఛించాను. "పేదరాశి పెద్దమ్మయింటి కర్మమేం? మహాదాన్నసత్రముంది. ఊరికే చీటీ యిస్తారు. వెళ్లండి" అని యొకానొక పౌరసత్తము డన్నాడు. "ఒ. కె." అన్నాను.

*　*　*　*

కృష్ణవేణీతరంగిణి ఆబుతువులో "సన్నగిల్లి సన్నగిల్లి రాళ్లమధ్యను అల్లిబిల్లిగా అల్లుకుపోతూ ఉన్నాను, అమృతవాహినినై; నన్నుచూడు! నా అందంచూడు! నీ ఆకలి మఱచిపో!" అని చెవిలో రహస్యంగా బిలబిలధ్వను లూత్తూ చేరబిలిచిన ట్లైంది. తిన్నగా రేవులోకి వెళ్లి స్నానం చేసుకొన్నాను. స్నానంచేస్తూ, వళ్లు తుడుచుకుంటూ, నదికేసి వొకటేచూపు!— తెల్లని యిసుకతిన్నెలు ఎండలో, రవలపొడి పరపులల్లే మిఱుమిట్లు గొలిపాయి. దూరపుకొండలు నీలాలుగా ఉండి, వానివెనకాతల ఏమీ లేనట్టుగా, అవే యీ యిహలోక నాటకరంగస్థలాన కాఖరు తెర లన్నట్టుగా కనిపించినాయి. చేరువలో మ్రోలనే విస్ఫుట స్ఫటికలింగమొకటి ద్యోతకమై, కొండలమీది కెగబ్రాకే నాచూపును మళ్లీమళ్లీ తనవైపునకు త్రిప్పకోసాగింది. నీరు నిర్మలంగా పాదరసంలాగు పరుగెడుతూవుంది.

"వర్షాకాలంలో దేవాలయాన్ని అంటి మెట్లుముంచి ఒరసి లోనికి ప్రవహించే నన్ను ఎంతగా ఇంకజేసినావు! ఎంతగా ఇంకజేసినావు పరాత్పరా!" అని వేడినిట్టూర్పులు వదుల్తూ వుందా ఆనది అన్నట్టు కొలదికొల

దిగా వేడిగాడ్పు నాముక్కుకొనకు అందుకో సాగింది. నదితోపాటు నేనున్న సానుభూతి నిట్టూర్పు నొకదాన్ని విడిచి నదికి ఇలా జవాబు చెబుతూ గుడిలో ప్రవేశించినాను. "అమరావతీ శిల్పము నీలో నీటి నీడలు చూచుకొంటూ ఇప్పటికిన్నీ నృత్యము చేస్తూవున్నది, ఏడాది కోసారి యీనీ నన్నని జాల్వెల్లి నడకల. ఆ యుత్సవము చూడ్డానిగ్గాను నేను వచ్చియున్నాను. నన్ను మన్నించు! నన్ను మన్నించు! సెలవు! సెలవు! సెలవు!"

* * * *

అమరేశ్వరప్రవేశద్వారం ఒక ఎత్తైన గోపురం. ఆరు అంతస్థులుగా నుంది. ఆరు అంతస్తులకూ ఆరుగుమ్మాలూ అగపిస్తాయి. కాని పైకెక్కడానికి త్రోవ ఉన్నట్టు తోచదు. గోపుర మంతా వెల్ల వేయబడి, ఈ కాలపు రంగులు పూయబడి, అక్కడక్కడ బూతు బొమ్మలుకూడా వ్రాయబడి నాకు జుగుప్స కలిగించింది. "కళాప్రసిద్ధమైన ఈ దేవాలయాన్ని యీద్వారమమ్మటా ప్రవేశించడం?" అనేప్రశ్న వెంటనే తట్టింది: అయితే ఆ వెంటనే స్మృతికి వచ్చింది. "అమరావతి కళ అంతా గుడిఆవరణ అవతల, మంద బయలున ఇనుపకటకటాలనడుమ, మదరాసు ప్రదర్శనభవనమున, లండన్‌పురిని, చోరగ్రస్త మైనట్టు గొంపోబడి కూడబెట్టబడి యున్న" దని స్మృతికి వచ్చింది. "అటయితే గుడిలో చూచేదేమి?" అని శంక జనించింది. ఏమీ లేదన్నట్టు తొల్త గోపురం దాటగానే ఆకాశోపరి కనిపించింది. ప్రదక్షిణలో ఏవేవో ఉన్నట్టు ప్రణవేశ్వర, వీరభద్ర, సోమేశ్వర, విఘ్నేశ్వర, కుమార, అగస్త్యేశ్వరాది విగ్రహాలున్ను, రెండు నున్నని కొత్తందన మెప్పటి కప్పుడే చూరలాడుతూ ఉన్న, స్ఫటికలింగాకృతులున్ను, అన్నింటినీ మించి చక్కని మహిషాసురమర్దనిరూపమున్ను గోచర మైనాయి. ఎటు చూచినా శివద్యోతకమే. అది హెచ్చుస్థాయిన గటించేటట్టు ఓరివిగా చిగురుపట్టి పిందెలతో ఒకానొక మారేడుచెట్టు లోగుడిలోనికి దారి చూపింది.

మారేడుదళం! శివునకు మిక్కిలి ప్రీతికరమైనది! అయినప్పటికిన్నీ దళసంచలనం విష్ణువుమీదకూ ప్రసరిస్తూనే వుంది అన్నట్టు వేణుగోపాలస్వామిగుడి మీదకు కొనలు సాగింది. వేణు గోపాలస్వామి! ఆ విగ్రహం అందంగానే ఉంది. మఱి నాలుగుమూలలూ తిలకించగా విఘ్నేశ్వర, కుమార, హనుమాన్, వీరభద్ర మహానాయకుల విగ్రహాలు వెలిసి వీరపూజ కాస్థాన మన్నట్టు చాటదొడగినాయి.

అసలు గుడి ప్రవేశించేలో వెంకటాద్రి యొక్క ఇత్తడివిగ్రహం అపురూప మనిపించింది. ఒకానొక నందివిగ్రహం? కొంత ఇత్తడి రేకుమయమై కొంత రాగి రేకు మయమైన సొబంగు వెలిగ్రక్కుతూ కానవచ్చింది. అహో దాని సుముఖము! దాని మూపురము! దాని చట్టలు! దాని గిట్టలు!

తిన్నగా అమరేశ్వరుని అసలు గుడిలోనికి అత్యుత్సాహపూరితుణ్ణాయి ప్రవేశించినాను. ముందు నిలబడి ఉన్నాయి- అమరేశ్వరుని యొక్కయు బాల చామంతిక యొక్కయు ఉత్సవిగ్రహాలు! ఉత్తుంగములు! పిత్తళిహత్తింపులు! ఆవిగ్రహాలను వెన్నుదన్ని వెలసియుంది శ్రీ అమరేశ్వర స్ఫటిక

లింగం! అమరేశ్వరాయ నమామి! నమామి! నమామి! ఆలింగస్వరూపమునకు వెండిరేకులతో విభూతిరేకలు వుంచినప్పుడు కళ విప్పారింది! లోనికింకా లోనికి వచ్చి చూడ వచ్చునన్నారు పూజార్లు. ఏమినాభాగ్యము! ఏమి నా భాగ్యము!

చిన్నికొండనెత్తమ్ములా వున్న లింగోన్నత్యుపరిపాపట నొకానొక రంధ్రాన్ని చూపిస్తూ పుజారి అభిషేకము సేయుచొప్ప సూచించినాడు. అభిషేకోదకము ఎండకుండా ఆరంధ్రమట!

అక్కడకక్కడ ప్రదక్షిణ సేయుటకు చుట్టూ దారి లేదు. కాని మెట్లెక్కి లింగమెత్తు దర్శింపవచ్చు. ఆమెట్లెక్కుటకూడ కష్టమే. చీకటి అయినప్పటికిన్నీ నేను దీపసాహాయ్యమున చూచి ధన్యుడ నైనాను.

* * *

తిరిగి వచ్చులో బాలచాముంతిక గుడి వొకటి చూడతగ్గదే. మఱిన్నీ నవగ్రహాల విగ్రహాలు ఒక అరుగుమీదను కనిపిస్తాయి. వాటిని కూడా చూడతగ్గదే. మఱిన్నీ ఆ రోజున ప్రత్యేకించి సన్నాయి వాయిద్యం మ్రోగింది. "ఏమీ విశేషం?" అని అడిగితే "పుట్టువెండ్రుకలు తీస్తామని మ్రొక్కుకొన్నవా రొకళ్లు చిన్నపిల్లవానితో వచ్చియున్నారు" అని పూజారి చెప్పినాడు. తీయబోవు వెండ్రుకలు విశ్వస్తవి కానందుకు సంతోషిస్తూ గుడి వెలువడ్డాను. నెత్తిమీదున్నాడు సూర్యభగవానుడు! మండువేసగి! కాలిని జోడు లేదు. నెత్తిపై గొడుగు లేదు. తిన్నగ నేనోయింట ఎప్పుడు ప్రవేశించినానో నాకే తెలియదు. వెంటనే అనక తప్పినది కాదు "ఎంత చల్లగా ఉంది ఈ గృహము!" అని.

* * * *

భోజనానంతర మొకింత శయనించి బడలికలు సుంతవాసి ఇంకనూ ఈ చెవులా ఆ చెవులా వేడిగాడుపు వీచుతున్నప్పటికిన్నీ ఇలు వెడలి వింతదోట విశేషాలు కొత్తవి తెలిసికొందామని పయనమైనాను. చరితాత్మకులు వ్రాశారుగా "దీపాలదిబ్బ" అని "ధరణికోట" అని.

దీపాలదిబ్బ! మండువేసగి పగలు మూడుగంటలప్పుడు దీపాలదిబ్బమీద దీపాల వెలుగేమి అగపించగలదూ అనేసంకోచం ఎడద పొడమనేలేదు. పైని వెలుగ్గావున్నా లోపల అంధకారబంధురంగా వుండిపోయింది నామనస్సు "ఆదీపాలదిబ్బ ఎక్కడ ఎక్కడ?" అని గొడ్లకాడవాళ్లను అడుగుతూ వడగొట్టుకొంటూ నే పోతూవుంటే. నీడకోసమైతేం; నాకాళ్లా కాడ కీడిస్తేనేం, అసంఖ్యాకములుగా వేపచెట్లు బలిసివున్న ఒకానొక పల్లంలోకి దిగాను. ఆ పల్లంలో ఆ చెట్ల'ంద చెదరివున్న కొన్ని రాళ్లు, కొన్ని పెద్దరాతిస్తంబాల విశిష్ట నష్టశేషములు, భూమిమీద పాతవేయబడినవి అగపించినాయి. నాలో ఒకమెఱపు మెరసింది. చుట్టూ చూచాను. ఆడుకొంటూఉన్న గోపకులు పంగలకర్రలతో గులకరాళ్లు గురిపెట్టి పొన్నంగిపిట్టలను నేలపడకొడుతూ ఆపడినవాటిలో ఒకదాన్ని మళ్లీ బ్రదికిద్దామని ఆ పిట్టయొక్క తోకకింది ఎఱ్ఱరంగు భాగంలోనికి ఊదుపోస్తూ ఉన్నారు. బ్రతికింది ఆ పిట్ట! నా కాశ్చర్యంవేసింది పడగొట్టినవాడూ వాడే! ఊదుపోసి బ్రతికించినవాడూ వాడే! పక్షి రంగురంగులపక్షి! అం

దంగా ఉంది! ఈవతుగానే కళమాత్రం పునరుజ్జీవింపబడకూడదా? అని ఒకవిధమైన ఆ సాసంలో పడ్డాను. "ఇదేనా? ఈలోపల్ల మేనా? దీపాలదిబ్బ?" అని అడిగాను.

"దిబ్బ? తిన్నె! ఇదేగాని తిన్నెతవ్వగా దొరకినవాటి నన్నింటినీ ఆ ఇనుపకటకటాల నడుమపేర్చినారు" అని చూపించినారో తాపు నా కాబాలకులు. ఉపద్రవమైన ఉత్సాహంతో పరుగెత్తాను ఆచోటికి. అక్కడే అదీని. కాని నేను ఆదాకా గమనించలేక పోయినాను.

కటకటాల నడుమ రేకుపెడ్డుక్రింద అమృతకళయొక్క పరాకాంత అవకాశాం తానకు ఇంకా చూపులు చూస్తూనే వుంది. బుద్ధుని నిలువువిగ్రహాలకున్న వస్త్రాచ్ఛాదనముయొక్క కుచ్చెళ్లవలెవాటు, బుద్ధుని ము ఖ మం ద గ పిం చు శాం తి వ ర్ణ నా తీ త ము లు. ఎవేవోచుట్టూ పడియున్న చక్రాలు, చెట్లబొమ్మలు, చిల్లర మల్లర నగిషీలు, అవన్నీ ఇంకా ఒక దానితో ఒకటి కూడాబలుక్కుంటూ వున్నట్టు, సర్వసామాన్య భగ్నశిష్టాలే వాటి అన్యోన్యసానుతాపానకు కారణ మన్నట్టు కనిపించినాయి.

అక్కడ కొంతకాలం వుండిపోతే నేను బసచేసేది ఎక్కడా అనేబుద్ధి మిక్కుటమైంది. చుట్టూ పరకాయించాను. అనతిదూరంలో ఒకట్రావలర్సుబంగాళా ఆధునికపుదిపొడగట్టింది. ఇద్దరు మనుష్యులు సామాన్య పౌరులు పనిపాటలు చేసికొనేవా ళ్లైవల్లో అక్కడి కళకు సంబంధించనట్టుగా ఒకతాడదో పెనేసుకొంటూ చెట్లనీడ నా బంగాళాచెంత చేష్టవెలుగు విరజిమ్మారు. వాళ్లను దరిశాను. "కోటెక్కడా కనిపించదేం ఈచుట్టుపట్ల?" అన్నాను. "ధరణికోటా?" అన్నారు వారు "అదిగో! అదిగో వూరు! ఆలా అడ్డమడి పోండి!" అన్నారు.

*   *   *

ధరణికోటా! నడచినడచి వెళ్లి చూచాను సాయంకాలం నాలుగైంది. నాలుగైనా గాడుపు జాస్తీగావున్న రోజులుకావడంచే వేడి హెచ్చుగానే వుంది. అయినా ఉత్తిగాలి కాదన్నట్టు దుమ్ము రేగింది. దుమ్ముకువిలవయిస్తున్నానని విస్తుపోతూవున్నారా! పాఠకులారా! నే నేమట్టిమీద నిలుచునివున్నానో తిలకించండి! ధరణికోటయొక్క, సిసలైన ధరణికోటయొక్క, పురాతన చరిత్రాత్మకమైన ధరణికోటయొక్క మట్టిమీద. గోడలు పడిపోయినప్పటికిన్నీ ఇటుక ల గ పి స్తూ వున్నాయి. ఇళ్లుకట్టిన ప్రదేశాల, వీథుల, అంతటా ఇటుకలే. ధాన్యకటకము అనికూడా చరిత్రాత్మకులు కొనియాడతారు!

"ఒకప్పుడు బంగారుమయంకాదూ ఈ స్థలం?" అని — ఒకరైతక్కడ చెట్టుకింద విప్పి ఊరికేవున్న బండినానుకొని కనబడితే, వానితో యాదాలాపంగా అన్నాను. "కాకేమండీ! ఇప్పటికీ వర్షపువాలుకు బంగారు ఇసుక, బంగారుముక్కలు దొరుకుతూనే వుంటాయి" అన్నాడు. గాడుపున కెగజిమ్మిన దుమ్ములో నాకు తోచినవిలవ ఆబంగారాందే అని అనుకున్నాను — నే నొక పెద్దరస్తా చూచాను. దానమ్మట నడచిపోగా తిన్నగా అమరావతిగుళ్ల వద్దకు చేర్చింది.

గుడి కాదూ? గుళ్లా? అవును మూడు గుళ్లు అవి. అంద మరేశ్వరునిగుడిగోడలో నాశనంకాని స్వయంవ్యక్తిత్వ మున్నది!

అనతిదూరంలో అమరావతికి చేరువ వైకుంఠపురమనే పుణ్యక్షేత్రమున్నట్టు బాటసారులు చెప్పగా ఆదెసచూస్తి. మెట్లచాయనేడీ కొండ ఆ నాలుగున్నరసాయంకాలపు టెండలో గోచరించింది. గుహావుందన్నారు. దేవునిపేరు వెంకటేశ్వరుడన్నారు. అక్కడ కృష్ణ ఉత్తరవాహినిగా ప్రవహించడంవల్ల బహూపవిత్రమైందని పురిగొల్పారు. కాని నామన స్సటుపోలే.దు


"ఈనాడు అమరావతీ ఆహ్వానమే! అమరావతీ ఆతిథ్యమే! మతేమిన్నీ వలదు. మతేమీ కోరరాదు." అని అనుకొంటూ నాడు భుజియించిన, శయనించిన బసలోకి తిరిగి ప్రవేశించినాను. మంచినీళ్లు తనివార త్రావినాను. బావు లున్నాయా అని అడిగినాను. నీళ్లపాయిలోనికీ యూర జొన్నకట్టెలు కాకుండా అట్టిమాదిరిగా వుండే పొగవిత్తు మోడులా యుపయోగమవడం అని తెలుసుకొన్నాను. చూపు పెరటిలో పెరిగిన ఓ వేప చెట్టుమీదకు ఓ బాదంచెట్టుమీదకు బరిపాను. సామాన్యగేస్తుని యిల్లు అది. అయినప్పటికీన్నీ ఆగడప నాకాఘుడియ మహాదాన్న సత్రముకంటె నెక్కుడాతిథ్య మొసంగినది. ఇంటిగోడల వంక చూచినాను. గోడలమ్మట పురాతనపుగళ కొత్తకోడలి బంగారు వొడ్డాణపు పువ్వులా అన్నట్టు మిఱుమిట్లు గొలిపింది.


# SIPRA

## సిప్రా

### వనస్పతి సంబంధమైన
### టాయిలెట్ సబ్బు

నవనాగరీకులకు గూడ నచ్చేటంత అత్యంత మనోహరమైన పరిమళము. నురుగు ఎక్కువగా నుండును. ఇందు చేర్చబడిన మందుదినుసులు చాల పరిశుభ్రమైనవి. చర్మమునకు మృదుత్వము చేకూర్చును.




అతి సుకుమారమైన శరీరమునకు గూడ ఎట్టి హాని కలుగ జేయదు.

**BENGAL CHEMICAL**
CALCUTTA :: BOMBAY.

మదరాసు ఏజెంట్లు:—
యన్. దేశాయి గౌండరు అండ్ కంపెనీ,
41, బందరు వీధి.